



RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక




అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 302 | 30 మార్చి 2025 | వెల -1 | పేజీలు -8


## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

తెలుగు సంవత్సరాది ఉగాది

ఓ ప్రకటన విడుదల చేసిన పవన్ కల్యాణ్



తెలుగు లోగిళ్లు సిరిసంపదలతో పచ్చగా ఉండాలని ఆకాంక్ష

2

# ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మంగళగిరి ఎన్టీఆర్ భవన్ లో వేడుకలు-హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు

### పార్టీకి మనం అందరం వారసులం... నేను టీమ్ లీడర్ మాత్రమే అన్న చంద్రబాబు

## టీడీపీని లేకుండా చేయాలనుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారు: చంద్రబాబు




మంగళగిరి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

నేడు (మార్చి 29) తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జాతీయ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ శ్రేణులకు ప్రత్యేక సందేశం వెలువరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన వేడుకలకు చంద్రబాబు హాజరయ్యారు. చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర సహాయమంత్రి

2

## తిరువూరులో ఏం జరుగుతోంది?... ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహారంపై సీఎం చంద్రబాబు సీరియస్!

ఇటీవల పలు వివాదాల్లో కేంద్రబిందువుగా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి

పలు పర్యాయాలు హెచ్చరించిన టీడీపీ హైకమాండ్ అయినప్పటికీ కొలికపూడిపై వివాదాలు

తిరువూరుజి



తెలుగుదేశం పార్టీ తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహార శైలిపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కారణంగా తలెత్తుతున్న వివాదాలపై ఆయన పార్టీ ముఖ్య నేతలతో చర్చించారు. తిరువూరులో నెలకొన్న పరిస్థితులను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా అధ్యక్షుడు రఘురాం ముఖ్యమంత్రికి వివరించారు. కొలికిపూడికి సంబంధించి తరచూ వివాదాలు తలెత్తుతుండడంపై చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల్లో లేని సమస్యలు

2

## నేడు ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం




2

సంక్షేమ సారధి ఎన్టీఆర్...

అభివృద్ధి ప్రదాత చంద్రన్న

కొంతమందికి గుండెపోటు..మరికొంతమంది బాత్‌రూమ్‌లో జారిపడ్డారు: మంత్రి లోకేశ్

ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా గెలుపు మనదే.

మూడు పర్యాయాలకు మించి ఒకే పదవిలో.. ఉన్నవారి స్థానంలో కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వాలి. నాతోనే మార్పు మొదలుకావాలి'

'2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు.

పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా

నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా ... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి.

ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది'- పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్,

## టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం... పవన్ కల్యాణ్ స్పెషల్ విషెస్...



మంగళగిరి( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

తెలుగుదేశం పార్టీ ఈరోజు (మార్చి 29) 43వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటుంది. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పెషల్ విషెస్ తెలిపారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరిగే వేడుకలకు సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ జెండా ఎగురవేయనున్న చంద్రబాబు... పార్టీ శ్రేణులకు

2

## శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు కలగాలి

### తెలుగు ప్రజలకు వైయస్ జగన్ ఉగాది శుభాకాంక్షలు


తాడేపల్లి: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది సందర్భంగా రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,

2

## మయన్మార్ భూకంపం... 1,000 దాటిన మృతుల సంఖ్య... .



మయన్మార్( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మయన్మార్‌లో శుక్రవారం చోటుచేసుకున్న శక్తివంతమైన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అయితే భూకంప సంబంధిత ఘటనల్లో 1,000 మందికి పైగా ప్రాణాలను కోల్పోయారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. మయన్మార్ సైనికాధికారి మిన్ ఆంగ్ హ్లైంగ్

2

## తెలంగాణలో రోడ్డు ప్రమాదం.. ముంబై పోర్ట్ జోన్ డీసీపీ సుధాకర్ మృతి

నాగర్ కర్నూలు జిల్లాలోని ఆమ్రబాద్ మండలంలో ప్రమాదం

అధికారి ప్రయాణిస్తున్న కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించిన పోలీసులు

నాగర్ కర్నూలు( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




నాగర్‌కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముంబై పోలీసు పోర్ట్ జోన్ డీసీపీ సుధాకర్ పఠానేతో పాటు మరో వ్యక్తి మృతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లాలోని ఆమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో ఎదురుగా వస్తున్న ఇన్నోవా కారును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇన్నోవా కారు నుజ్జునుజ్జయింది. కారులోని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించారు. మృతి చెందిన వారిలో ఒకరిని మహారాష్ట్రకు చెందిన పోలీసు అధికారిగా గుర్తించారు. మరో వ్యక్తిని భగవత్‌గా గుర్తించారు.

# ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోంమంత్రి అనిత, ఇతర నేతలు పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ… ఒక మహనీయుడి విజన్ కు ప్రతిరూపమే తెలుగుదేశం పార్టీ అని అభివర్ణించారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ… పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. అనేక విప్లవాత్మక పథకాలతో పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అటువంటి చారిత్రాత్మక పార్టీకి మనందరం వారసులం… నేను టీమ్ లీడర్ ను మాత్రమే అని చంద్రబాబు స్పష్టం చేశారు.

తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలని చాలామంది చాలా ప్రయత్నాలు చేశారని, అలాంటి వాళ్లందరూ కాలగర్భంలో కలిసిపోయారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా… టీడీపీని ఏమీ చేయలేకపోయారని, పార్టీ పెట్టిన ముహూర్త బలం అటువంటిది అని అన్నారు. చరిత్రలో టీడీపీ నాటి స్వర్ణయుగం అనే రోజులు శాశ్వతంగా వస్తాయని పేర్కొన్నారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు ఉద్వేగభరితంగా ప్రసంగించారు.

"2024 ఎన్నికలు ఒక చరిత్రను సృష్టించాయి. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని నిలబెట్టాలన్న ఆలోచనతో కూటమిగా ఏర్పడ్డాం. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి అఖండ విజయాన్ని సాధించాం. 93 శాతం స్ట్రయిక్ రేట్ తో అద్భుత విజయం నమోదు చేశాం. ఎన్నో ఆటుపోట్లు, సవాళు ఎదురైనా కార్యకర్తలు ధైర్యాన్ని వీడలేదు. నేతలను, పార్టీని ఆర్థికంగా దెబ్బతీసి కుంగదీయాలని ఎన్నో కుట్రలు పన్నారు. ఆస్తులు విధ్వంసం చేసినా ఎవరికీ భయపడలేదు. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుంచుకుంటాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి ఓటమి అనేదే ఉండదు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం

మంగళగిరి **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

'రెడ్‌బుక్ తెరవగానే కొందరికి గుండెపోటు వచ్చింది. మరి కొంతమంది బాత్‌రూమ్‌లో జారిపడ్డారు'అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి..మంత్రి నారా లోకేశ్ అన్నారు. మరో 40 ఏళ్లు టీడీపీ జెండాను రెపరెపలాడిస్తాం అని స్పష్టం చేశారు. గల్లీ రాజకీయాలు చూశాం…ఢిల్లీ రాజకీయాలు శాసించాం అని చెప్పుకొచ్చారు. 'క్లైమోర్ మైన్స్‌కే భయపడలేదు.. కామెడీ పీస్‌లకు భయపడతామా?అని ప్రశ్నించారు.'ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా గెలుపు మనదే. మూడు పర్యాయాలకు మించి ఒకే పదవిలో.. ఉన్నవారి స్థానంలో కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వాలి. నాతోనే మార్పు మొదలుకావాలి' అని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.'మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు – ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టీడీపీ' మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.పసుపు జెండా మనకు ఎమోషన్%ొ%43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ… తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం… ఆ ప్రభంజనం పేరే ఎన్టిఆర్ అని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం

'విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్'అని మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. '43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టిడిపి, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43ఏళ్లుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి' మంత్రి నారా లోకేశ్ పాదాభివందనం చేశారు.అరాచకానికి ఎదురొడ్డాం…ప్యాలెస్‌లు బద్దలుగొట్టాం

'2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్లు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం'అని మంత్రి నారా లోకేశ్ చెప్పుకొచ్చారు.'మన దేవాలయం పై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది'అని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

పేదరికం లేని సమాజమే టీడీపీ లక్ష్యం

'పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే'అని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. 'దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం.త్వరలోనే పి4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుంది'అని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తాం

'తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టీడీపీ. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు'అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. 'కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో… 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో… 1,78,041 సభ్యత్వాలు.. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు మొత్తం… 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టిడిపి. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం'అని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. '2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలకు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం'అని మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా

'కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక'అని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. 'పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే… సీనియర్లను గౌరవిస్తా … పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం'అని మంత్రి నారా లోకేశ్ చెప్పుకొచ్చారు

## టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం… పవన్ కల్యాణ్ స్పెషల్ విషెస్…

భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పెషల్ విషెస్ తెలిపారు. ఉమ్మడి ఏపీలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా… నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 42 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## మయన్మార్ భూకంపం… 1,000 దాటిన మృతుల సంఖ్య… .

రాష్ట్ర ప్రసార సంస్థ ఎంఆర్‌టీవీలో టెలివిజన్ ప్రసంగంలో… విపత్తు తీవ్రతను ధ్రువీకరించారు.

మయన్మార్‌లో భూకంపం

మయన్మార్‌లో శుక్రవారం చోటుచేసుకున్న శక్తివంతమైన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అయితే భూకంప సంబంధిత ఘటనల్లో 1,000 మందికి పైగా ప్రాణాలను కోల్పోయారు. మయన్మార్‌లోని సైనిక ప్రభుత్వం ప్రకారం… మయన్మార్‌లో 1,002 మృతిచెందగా, మరో 2,376 మంది గాయపడ్డారు. అయితే వందలాది భవనాల కూలిపోవడంతో ప్రస్తుతం శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుంది. అయితే మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది.

మయన్మార్ సైనికాధికారి మిన్ ఆంగ్ హ్లైంగ్ రాష్ట్ర ప్రసార సంస్థ ఎంఆర్‌టీవీలో టెలివిజన్ ప్రసంగంలో… విపత్తు తీవ్రతను ధ్రువీకరించారు. "సహాయ చర్యలకు అంతర్జాతీయ మద్దతును అభ్యర్థించాను. ఏహెచ్‌ఏ సెంటర్, భారతదేశం నుంచి మద్దతు కోసం కొన్ని ప్రతిపాదనలను అనుమతించాను" అని ఆయన పేర్కొన్నారు. ప్రాణ నష్టం మరింతగా పెరిగే అవకాశం ఉందని అన్నారు. సహాయం, విరాళాలను అందించాలని ప్రపంచ దేశాలకు పిలుపిచ్చారు.

శుక్రవారం మధ్యాహ్నం సమయంలో సంభవించిన 7.7 తీవ్రతతో సంభవించిన భూకంప కేంద్రం.. మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన మాండలే సమీపంలో ఉంది. ఆ తర్వాత 11 నిమిషాల వ్యవధిలో 6.4 తీవ్రతతో సంభవించిన భూకంపం వినాశనాన్ని మరింత తీవ్రతరం చేసింది. మయన్మార్‌లో చోటుచేసుకున్న భూకంపం ప్రభావంతో… పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బ్యాంకాక్‌లో ఈ ఆకస్మిక విపత్తు కారణంగా ప్రజలు భయాందోళనకు గురై రోడ్ల మీద పరుగులు తీశారు. అత్యవసర సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, శిథిలాల నుండి గాయపడిన వ్యక్తులను బయటకు తీస్తున్నారు. ఇక, మయన్మార్‌లో చోటుచేసుకున్న భూకంపం ప్రభావంతో… చైనాలోని యునాన్ మరియు సిచువాన్ ప్రావిన్సులలో ప్రకంపనలు సంభవించినట్లు నివేదికలు ఉన్నాయి

ఐక్యరాజ్యసమితి ఆగ్నేయాసియాలో వనరులను సమీకరించడం ప్రారంభించిందని, సహాయక చర్యల కోసం ప్రారంభ 5 మిలియన్ డాలర్లు కేటాయించిందని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ ప్రకటించారు. మయన్మార్ అధికారులతో మాట్లాడిన తర్వాత… "మేము సహాయం చేయబోతున్నాం" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.

మయన్మార్‌కు చేయూతను అందించేందుకు భారత్ ముందుకు వచ్చింది. మయన్మార్‌కు సుమారు 15 టన్నుల రిలీఫ్ మెటీరియల్‌ను పంపింది. భారత వైమానిక దళానికి చెందిన సి 130 జె విమానం… టెంట్లు, స్లీపింగ్ బ్యాగులు, దుప్పట్లు, తినడానికి సిద్ధంగా ఉన్న భోజనం, వాటర్ ప్యూరిఫైయర్స్, పరిశుభ్రత కిట్లు, సౌర దీపాలు, జనరేటర్ సెట్‌లు వంటి ముఖ్యమైన వస్తువులను తీసుకుని ఘజియాబాద్‌లోని హిండన్ వైమానిక దళ స్టేషన్ నుంచి మయన్మార్‌కు బయలుదేరింది

## శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు కలగాలి

పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని వైయస్ జగన్ ఆకాంక్షించారు.

షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆయన అభిలషించారు. ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని వైయస్ జగన్ తన సందేశంలో ఆకాంక్షించారు.

## తిరువూరులో ఏం జరుగుతోంది?… ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహారంపై సీఎం చంద్రబాబు సీరియస్!

తిరువూరులోనే ఎందుకు వస్తున్నాయని ఆయన ప్రశ్నించినట్లు సమాచారం. ఈ వివాదంపై సమగ్ర సమాచారం సేకరించి, కార్యకర్తలతో మాట్లాడిన అనంతరం చంద్రబాబు ఒక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. పార్టీ కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగానే ఎవరైనా పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇవాళ తిరువూరు టీడీపీ కార్యకర్తలు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి చేరడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "కొలికపూడి డౌన్ డౌన్", "తిరువూరుకు కొలికపూడి వద్దు" అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కార్యకర్తలను శాంతింపజేసి, తిరువూరు ముఖ్య నేతలతో మాట్లాడారు. పార్టీయే అత్యున్నతమని, పార్టీ నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యకర్తల అభిప్రాయాలను పార్టీ అధినేత చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల దృష్టికి తీసుకెళతానని పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

తెలుగు ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. మన ముంగిళ్ళకు వచ్చిన ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు… జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. ఉగాది పండుగ ఈసారి విశ్వావసు అనే గంధర్వుడి పేరిట వచ్చిందని, ఈ ఉగాది పండుగకు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. "జీవితం కష్టసుఖాల సమ్మేళనం. మన ఉగాది పచ్చడిని అందుకు నిదర్శనంగా భావిస్తాం. గత ప్రభుత్వ పాలన కష్టాలమయం కాగా, ఇప్పుడు ప్రజలకు సుఖాలను అందించే మంచి పాలన ఏపీలో ప్రజల ముంగిటనకు వచ్చింది. చైత్రమాసపు శోభతో వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది తెలుగు లోగిళ్లను సిరిసంపదలతో పచ్చగా ఉంచాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# ఘనంగా వడ్డాదిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు దొండా నరేష్ ఆధ్వర్యంలో









బుచ్చయ్య పేట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు దొండా నరేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు ఈ కార్యక్రమానికి మహిళలు తెలుగుదేశం పార్టీ మహిళలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . తెలుగుదేశం పార్టీ జిందాబాద్ ఎన్టీఆర్ అమర్ రహే, చంద్రబాబు జిందాబాద్ ,లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు విశాఖ డైరీ డైరెక్టర్ శ్రీగేదెల సత్యనారాయణ , తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు , డొంకిన అప్పలనాయుడు, తలారి శంకర్ ,దొండా సన్యాసిరావు , తమరాన దాసు , దొండా శ్రీనివాసరావు , సాయం శేషు , లోపుడి ఎంపిటిసి ఎల్లపు జగ్గారావు , ఎంవీవీ సత్యనారాయణ , గొన్న బత్తుల శ్రీనివాసరావు కలిసి పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా ఉన్నందుకు గర్విస్తున్నా

## అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర

అనకాపల్లి, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
అనకాపల్లి పట్టణంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు ఆధ్వర్యంలోని











తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పిలా గోవింద్, అనకాపల్లి ఎమ్మెల్యే కొలతల రామకృష్ణ తదితరులు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను జిల్లా పార్టీ కార్యాలయంలో ఎగరవేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని దివంగత నేత స్వర్గీయ ఎన్టీఆర్ పెట్టిన తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తూనే ఉందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఉ న్నందుకు తాను గర్విస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శ్రేణులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపిన అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్....

**'రంజాన్' సందర్భంగా "పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం" రద్దు**

అనకాపల్లి, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
అనకాపల్లి జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరం ఉగాది మరియు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ తెలిపారు. ఈ ఉగాది అన్ని కుటుంబాల్లో ఆనందాన్ని నింపాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా, సౌభాగ్యం తో జీవించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఇక రంజాన్ పవిత్రమైన పండుగను ముస్లిం సోదర సోదరీమణులందరూ సంతృప్తి, సంతోషాలతో జరుపుకోవాలని, ఈ పర్వదినం శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. రంజాన్ పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31న శెలవుగా ప్రకటించినందున జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' ను రద్దు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.






# సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహించబడదు

## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
మార్చి 31వ తేదిన రంజాన్ పర్వదినము సంధర్బంగా ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించినందున మార్చి 31వ తేది సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు.

# అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ...

అనకాపల్లి, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా, స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉ ంచడం తప్పనిసరి అని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను సమీక్షించి, వాటి పురోగతిని విశ్లేషించారు. అదేవిదంగా 2020 కన్నా ముందు ఉన్న పాత కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా బొజ్జన్న కొండ రూట్ లో వాహనాలు



క్రమబద్ధీకరణకు, వాహనాల నియంత్రణకు సిబ్బందిని నియమించాలని సూచించారు. మైన్స్, విజిలెన్స్ అధికారులుతో తరచూ క్వారీ లను, క్రషర్ లను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, స్టేషన్లోని సీసీ టీవీ కెమెరాలు పర్యవేక్షించి పూర్తిగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, రోడ్డు ప్రమాదాలు, నేరాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించి, తమ స్వంత ప్రాంగణాల్లో సీసీటీవీ కెమెరాలు అమర్చుకునేలా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. అనుమతిలేని బహిరంగ మద్యం సేవనాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడిపే వ్యక్తులపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రౌడీ షీటర్లు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులను కౌన్సిలింగ్ చేయడంతో పాటు, వారి ప్రవర్తనపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి, పగలు గస్తీలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం, పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళా సంరక్షణ కార్యదర్శులు స్థానిక పోలీసులతో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైబర్ క్రైమ్స్, మహిళా హక్కులు, పోక్సో యాక్ట్, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, రోడ్డు భద్రత నియమాలు వంటి అంశాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.అశోక్ కుమార్, ఎస్సై జి.రవికుమార్, ఇతర పోలీసు సిబ్బంది హాజరుగా ఉన్నారు.

# నేడు మంత్రి నారా లోకేశ్ రాక

## రెండు రోజుల పర్యటన



విశాఖపట్నం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం నగరానికి రానున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 1.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి పీఎం పాలెం క్రికెట్ స్టేడియానికి వెళ్లి ఐపీఎల్ మ్యాచ్ తిలకిస్తారు. మ్యాచ్ ముగిసిన అనంతరం రాత్రి 7.40 గంటలకు టీడీపీ కార్యాలయానికి చేరుకుని అక్కడ బస చేస్తారు. ఈనెల 31వ తేదీ ఉదయం బీచ్ రోడ్డులో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గానికి వెళతారు. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు.

# నాగులపల్లి లో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మునగపాక ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం నాగులాపల్లిలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.నాగులాపల్లి గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శు పోలమర శెట్టి నాగు మరియు మల్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాగులపల్లి లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ జెండా ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్న స్వర్గీయ ఎన్టీ రామారావు ఆలోచన మేరకు పుట్టిన ఈ తెలుగుదేశం పార్టీ పేదవాడి కూడు గూడు నీడ అనే నినాదంతో కూడిన ఆశయాలను అట్టడుగు బలహీన వర్గాలకు చేరేవరకు తెలుగుదేశం పార్టీ కృషి చెస్తూ ఉందని,అందులో భాగంగా యువత మధ్యతరగతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా ఆనాడు ఎన్టీఆర్ మొదలుకొని





ఈనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు తెలుగుదేశం పార్టీ అభ్యున్నతకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.దీనికి మరింత బలాన్ని ఇచ్చే విధంగా మన యువ నాయకులు నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ద్వారా తెలుగుదేశం పార్టీ గుండెచప్పుడు ప్రతి పల్లెకు ప్రతి గుడిసెకు ప్రతి యువతకు చేరే విధంగా తన పాదయాత్రను కొనసాగించారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు సరైన న్యాయం గుర్తింపు ఇవ్వటం జరుగుతుందని అందుకు ప్రతి కార్యకర్త నడుంబిగించి తెలుగుదేశం పార్టీ యొక్క ఆశయాలను అభ్యుదయ భావాలను ముందుకు తీసుకువెళ్లాలని ప్రతి ఒక్కరినే కారణం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోసాల గోవిందా పెతకం శెట్టి రాజు దొడ్డి వీర వెంకట రావు మొల్లేటి ఆదినారాయణ పంచాయతీ వార్డ్ మెంబర్లు నీటి సంఘం చైర్మన్ లు డైరెక్టర్లు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# పంచాయతీ షాపుల వేలంపాట మళ్ళీ వాయిదా....

**డిపాజిట్ దారులను పంచాయతీ కార్యదర్శి పాలకవర్గం మోసం చేశారు..**

**వారిపై చర్యలు తీసుకోవాలని డిపాజిట్ దారులు పోలీసులకు పిర్యాదు...**

**పంచాయతీ కార్యాలయం ఎదుట బైటాయించి ఆందోళన చేసిన డిపాజిట్ దారులు.....**

**పాలకవర్గం తీర్మాణంతో షాపుల వేలం నిలుపుదల చేశాం.. కార్యదర్శి కె. మూర్తిబాబు..**

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)







మాడుగులలో ఉన్న పంచాయతీ షాపుల వేలంపాట మరోసారి వాయిదా వెయ్యడంతో, డిపాజిట్ దారులు ఆందోళన బాటపట్టి పంచాయతీ కార్యాలయం ఎదుట బైటాయించి కార్యదర్శి పాలవర్గానికి వ్యతిరేఖంగా నినాదాలు చేసిన అనంతరం మాడుగుల పోలీసులకు పిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలివి. మాడుగుల పంచాయతీ పరిధిలో గల్ల షాపింగ్ కాంప్లెక్స్ 1,2 లో ఉన్న 30 షాపులకు సంబంధించి ఈ నెల 28వ తేదీ శుక్రవారం వేలంపాట నిర్వహించేందుకు సంబందించి టెండర్ ప్రకటన ఇచ్చారు. దీనికి సంబందించి 114 మంది పాటలో పాల్గొని షాపులు పాడుకునేందుకు వెయ్యి రూ పాయలు చొప్పున డిపాజిట్ చేశారు. 28వ తేది శుక్రవారం పాట జరిగే సమయంలో పాలకవర్గం కలుగజేసుకొని పాట లేకుండా ఇప్పటివరకు ఉన్న దుకాణదారులకు మళ్లీ షాపులు ఇవ్వాలని పట్టుబట్టడంతో డిపాజిట్ దారులు, పాలకవర్గ సభ్యుల మధ్య వాగ్వీదం జరగడంతో పంచాయతీ కార్యాదర్శి మూర్తిబాబు ఈ నెల 29వ తేది శనివారానికి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే శనివారం మద్యాహ్నం పాట నిర్వహించాల్సి ఉండగా, పాలకవర్గం తీర్మాణం మేరకు నిర్వహించాల్సిన వేలంపాట వాయిదా వెయ్యడం జరిగిందని కార్యాలయం భయట నోటీస్ అతికించి కార్యదర్శి పాటకు ముందే జారుకున్నారు. అనంతరం వేలంపాటలో పాల్గొనేందుకు ముందురోజు వెయ్యిరూపాయలు చొప్పున కట్టిన డిపాజిట్ దారులు గోడకు కార్యదర్శి అతికించిన నోటీసిని చూసి పాట పెట్టకుండా, కట్టిన డిపాజిట్ తిరిగి ఇవ్వకుండా కార్యదర్శి వెళ్లి పోయిన తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ పంచాయతీ కార్యాలయం ఎదుట బైటాయించి పంచాయ తీ కార్యదర్శి, పాలకవర్గం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందదర్భంగా పలువురు మాట్లాడుతూ, బహిరంగ వేలంపాట నిర్వహించేందుకు టెండర్ ప్రకటన ఇచ్చి డిపాజిట్ కట్టిం చుకున్న కార్యదర్శి, అర్థం లేకుండా పంచాయతీ ఆదాయానిక గండికొట్టే విధంగా పాలకవర్గం చేసిన తీర్మాణాన్ని పరిగణంలోకి తీసుకొని వేలంపాట వాయిదా వెయ్యడం ఏమిటని ప్రశ్నించారు. టెండర్కు పిలిచిన అనంతరం బహిరంగ వేలంపాట నిర్వహించకుండా, 29వ తేదిన శనివారం ప్రస్తుతం షాపుల్లో ఉన్న వ్యాపారులకే మళ్లీ ఆ షాపులు కేటాయించి పంచాయతీ నిబందనల ప్రకారం అద్దెపై 10శాతం పెంచి అద్దె తీసుకోవాలని పాలకవర్గం సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించి తీర్మానం చెయ్యడం ఏమిటని ప్రశ్నించారు. టెండర్ ప్రకటనపై అవగాహన లేకుండా తీర్మాణం చేసిన పంచాయతీ పాలకవర్గాన్ని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. టెండర్ ప్రకటన ఇవ్వకుండా ముందు పాతవారికే షాపులు కేటాయించాలని తీర్మాణం చెయ్యకుండా పాట వాయిదా పడిన తరువాత తీర్మాణం చేస్తే ఎలా చెల్లుబాటవుతుందని, ఇది పంచాయతీ ఆదాయానికి గండి పెట్టడమే కాకుండా, కక్ష్య పూరితంగా పాలకవర్గం చేసిన తీర్మాణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని ఆగ్రహించిన డిపాజిట్ దారులు పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గంపై మాడుగుల పోలీస్ స్టేషన్లో లిఖిత పూర్వకంగా డిపాజిట్ దారులు పిర్యాదు చేశారు. టెండర్ ప్రకటన ఇచ్చి, 114మంది నుంచి డిపాజిట్టు సేకరించి వేలంపాట నిర్వహించకుండా పాతవారికే షాపులు కేటాయించడం ఎలా సాధ్యమని డిపాజిట్లు కట్టించుకొని మోసగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై డీపీవో, జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తామని అన్నారు. ఎలాంటి తగాదాలు జరుగ కుండా ఎస్సై జి నారాయణరావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మూర్తి బాబుని వివరణ కోరగా పంచాయతీ పాలకవర్గం ఇచ్చిన తీర్మానం ప్రకారం వేలంపాట నిరవదికముగా వాయిదా వెయ్యడం జరిగిందని తెలిపారు.

# శ్రీ నూకాంబిక అమ్మ వారి వార్షిక జాతర మహోత్సవాలు ప్రారంభోత్సవం

## రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర

అనకాపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మ వారి వార్షిక జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మ వారి వార్షిక జాతర మహోత్సవాలను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. జాతర మహోత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ఉదయం రాష్ట్ర గనులు, భూగర్బ, ఎక్సైజ్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ









కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయకుమార్, కె.ఎస్.ఎన్.రాజు, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, ఎ.పి.గవర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ మల్ల సురేంద్ర, కొప్పులవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పి.వి.జి. కుమార్ అతిధులుగా పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం అతిధులకు ఆలయ అధికారులు వేద ఆశీర్వచనాలు, అమ్మవారి ప్రతిమ, ప్రసాదాలు అందజేసారు.

# హోరా హోరీగా ఎడ్ల టైరబండ్ల పోటీలు...




మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

కొత్త అమావాస్య జాతర పురస్కరించుకొని మాడుగుల తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నూకాంబిక అమ్మవారి పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు మొక్కుబడులు భక్తులు చెల్లించుకున్నారు. పలు దేవాలయాల వద్ద అన్న సమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం మాడుగులలో టైరు ఎడ్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ పెద్దలు జండా ఊపి ప్రారంభించారు. పోటీలలో సుమారుగా 11 ఎడ్లబండ్ల పైగా పాల్గొన్నారు. పరుగుల పోటీలు జోరుగా హుసారుగా జరిగాయి. ప్రజలు ఆసక్తికరంగా పోటీలను తిలకించారు. రాత్రికి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. రాత్రికి పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అన్నారు.

# పేదవాడి కోసమే టీడీపీ పార్టీ ఆవిర్భవించింది

## ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ

మాడుగుల( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పేదవాడి సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు.శనివారం మాడుగుల లో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు వద్దాది రంజిత్ వర్మ ఆధ్వర్యంలో టీడీపీ మండల అధ్యక్ష కార్య దర్సులు అద్దెపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు పర్యవేక్షణ లో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ఎమ్మెల్యే బండారు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టింది పేద వాడి సంక్షేమం కోసమేనని, ప్రజా




ప్రయోజనార్థం అనేక పథకాలు తీసుకొచ్చిన ఘనత టిడిపి పార్టీదేనని అన్నారు. పార్టీ ఆవిర్భవించిన 43 సంవత్సరాల లో 42 సంవత్సరాలు ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొనడం నా అదృష్టమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మండలంలో గల టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిధి

## అనారోగ్యంతో ఉన్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన నల్లారి



కలికిరి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పలు అనారోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్న బాధితులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను శనివారం గుర్రంకొండ కలికిరి కలకడ మండలాల లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు 23లక్షల 30వేల రూపాయల పది చెక్కులను అందజేశారు ఆయన మాట్లాడుతూ, వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజారోగ్య పరిరక్షణ కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని, అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం సహాయ నిధి కింద చంద్రబాబు అందించిన నిధులు కష్ట కాలంలో తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తికి ఘన సన్మానం



పీలేరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పురం రామ్మూర్తిని ఎన్నికైనందుకు జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ జి సభ్యులు కేఎస్



బోదే శా వలి శనివారం సన్మానించారు.అనంతరం దేశం మైనారిటీ నేతలు మౌలా బుజ్జు,మహబూబ్ బాషా లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోధిషా మాట్లాడుతూ రామ్మూర్తి ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు అందుతాయని, రైతు అభివృద్ధి కోసం రామ్మూర్తి కృషి చేస్తారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# గందరగోళంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం...

**అజెండాను రద్దు చేయాలి..- కమిషనరుపై వైసీపి కౌన్సిలర్లు తిరుగుబాటు..**

**కౌన్సిల్ ను బహిష్కరించాలని వైసిపి కౌన్సిలర్లు నిరసన..**

**పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని..**

**కమిషనర్ ప్రమీల వివరణ...**

**కౌన్సిల్ మీట్ కి హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ భాష..**







మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మదనపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం జరిగిన కౌన్సిల్ మీట్ గందరగోళంగా జరిగింది. మదనపల్లి మున్సిపాలిటీకి సంబంధించి అజెండాను రద్దు చేయాలని వైసిపికి చెందిన కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశం నందు కమిషనర్ ప్రమీలపై తిరుగుబాటు చేశారు.అభివృద్ధికి అడ్డుగా ఉన్నారంటూ కమిషనర్ ప్రమీలపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.అభివృద్ధికి నోచుకోని అజెండాను కౌన్సిల్ సమావేశం ముందుకు తీసుకొచ్చిన అజెండా పత్రాలను చించేసి నిరసన వ్యక్తం చేసి సమావేశాన్ని బహిష్కరించారు.పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని కమిషనర్ ప్రమీల కౌన్సిలర్లకు సూచించిన ఈ అజెండాను మెజార్టీ సభ్యులగా తాము ఆమోదించడం లేదని,పూర్తిగా రద్దు చేయాలని చైర్ పర్సన్ వరపన మనుజా కిరణ్ రెడ్డిని కోరారు.మదనపల్లి పురపాలక సంఘమం నందు కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ వరపన మనూజ కిరణ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.సమావేశాన్ని ఉద్దేశించి చైర్పర్సన్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా నీటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.పట్టణంలోని 35 వార్డుల నందు ప్రజల సమస్యలు ఉన్నట్లయితే కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకురావాలని కోరారు.అనంతరం 6 వార్డ్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ తమ వార్డులో ఇంటి పన్నును ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు.ప్రజలు కొంత గడువు ఇవ్వమని అడుగుతున్న కనికరం లేకుండా దుర్భాషలాడడం సబబు కాదన్నారు.మున్సిపాలిటీకి పన్నులు కట్టే ప్రజలు కోరిన విధంగా కాలువలు,రోడ్లు,ఎందుకు వేయడం లేదని నిలదీశారు.జనరల్ పండ్ నుంచి ఆర్థిక నిధులు తీసుకునే హక్కు లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.వార్డులో ఎటువంటి అభివృద్ధి చేయలేకపోవడంతో ప్రజలు నిలదీస్తున్నట్లు తెలిపారు.గత మూడేళ్లుగా కమిషనర్ ప్రమీల అభివృద్ధికి అడ్డుపడుతున్నారన్నారు.ఆర్వో ప్లాంట్ రాకుండా పోవడానికి ప్రధాన కారణం కమీషనర్ అని మండిపడ్డారు.అనంతరం వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి మాట్లాడారు 2024-25 మార్చి నాటికి స్మశాన వాటికకు ఎంత బడ్జెట్ కేటాయించారని ప్రశ్నించడంతో అధికారులు నీళ్లు నమిలారు.35 వార్డులలో ఎన్ని నీటి బోర్లు ఉన్నాయి,ఎన్ని పని చేస్తున్నాయి,ఎన్ని కొత్తగా నీటి బోర్లు వేశారు వంటి ప్రశ్నలను సంధించారు.ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా అధికారులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు.వేసవికాలం దృష్ట్యా ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలని ఆమె ద్వారా అధికారులను కోరారు.అదేవిధంగా 17 మంది కార్మికులను తీసేయడానికి కారణాలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రెండు లక్షల మంది జనాభా ఉన్నచోట కార్మికుల కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత లేదా అని నిలదీశారు.పరిపాలనపై అధికారులకు ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదన్నారు.అధికారులు నుండి సమాధానం కోసం వేచి చూస్తుండగా ఇంతలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సమావేశానికి విచ్చేశారు.మరోసారి వైసీపీ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కౌన్సిలర్ డౌన్ డౌన్ అంటూ నిరసన వ్యక్తం చేశారు.వార్డులలో వర్కులు చేయనీయకుండా అడ్డుపడుతున్న కమిషనరుపై కౌన్సిలర్లు షేక్ కరీముల్లా,గాంధీ,మందపల్లి వెంకటరమణ,శ్రీనివాస్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఎందుకు అడ్డుపడుతున్నారని కమీషనరును ఎమ్మెల్యే కోరారు.స్పందించిన కమిషనర్ వార్డులలో వర్కులు ప్రపోజల్ పెడుతున్నామని,కానీ కాంట్రాక్టర్లు చేసేందుకు ముందుకు రావడంలేదని బదులిచ్చారు.ప్రతి వార్డ్ కౌన్సిలర్ నుండి వర్కులకు సంబంధించి జాబితాను తీసుకోవాలని కమిషన్ ప్రమీలకు సూచించారు.దీంతో అజెండాను రద్దుచేసి తాము కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు కౌన్సిలర్లు చైర్మన్ మనూజకు తెలియజేసి వెనుతిరిగారు.ఈ కౌన్సిల్ సమావేశం నందు కౌన్సిలర్లు ఖాజా హుస్సేన్,పాల్ చంద్రశేఖర్,ఎస్వీ రమణ,ఈశ్వర నాయక్,రామిశెట్టి శివయ్య,తులసి రామకృష్ణ,గిరిజా సాయి శేఖర్ రెడ్డి,సుగుణ ఆంజనేయులు,రజిని నరేంద్ర,సరిత బాలగంగాధర్ రెడ్డి,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేపుల బైలు గ్రామంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ జెండా పండుగ



పీలేరు ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

మండలం లోని వేపులు బైలు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపు మేరకు,పీలేరు నియోజవర్గ బి సి అధ్యక్షులు వసంతల రాజా టిడిపి శ్రేణులు కార్యకర్తలు నల్లారి అభిమానులు, వేపులబైలు గ్రామస్తుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెండితెర దేవుడిగా వెలుగుంది ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న విశ్వవిఖ్యాత గాంచిన నటసార్వభౌమ నటరత్న పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయాల్లో అడుగు పెట్టి తెలుగుదేశం పార్టీ స్థాపించి నాలుగు గోడల మధ్య పరిమితం కాకుండా సామాన్యుని ముంగిట చేర్చారని కొనియాడారు.

# వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై రవికుమార్



రామసముద్రం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

వాహనదారులు చట్టాలను అనుసరించి వాహనాలు నడపాలని శనివారం డి ఐ జి ఆదేశాలు మేరకు మండల కేంద్రం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న జనాభా దృష్ట్యా వాహనాల రద్దీ కూడ అధికమైందని. ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. రోడ్ల పై ఎక్కడ పడితే అక్కడ ట్రాఫిక్ అంతరాయానికి గురికాకూడదని అధిక వేగం అనేక ప్రమాదాలకు దారి తీస్తుందాన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపారాదని ఇప్పుడు కొత్త చట్టం అమలు చేశారని వాహన ధారులకు లైసెన్సు, హెల్మెట్, వాహనాల పత్రాలు ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని లేని పక్షంలో భారీ జరిమాన విధిస్తామని వాహన దారులకు తెలియజేసారు.

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్..

## ఉద్యోగాలకు 13 మంది విద్యార్థులు ఎంపిక..

**అభినందించిన కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి..**

**ప్రిన్సిపల్ డాక్టర్ డి. రమణారెడ్డి..**









మదనపల్లి ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

అంగల్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ చివరి సంవత్సరం విద్యార్థులకు శనివారం బెంగుళూరుకు చెందిన కో స్టాఫ్ గ్లోబల్ తో క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి తెలిపారు.మొదటి గా హెచ్ఆర్ సుదర్శన్, మేనేజర్ ప్రభాకర్ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి వారు ఎంపిక అయిన తరువాత చేయాల్సిన పని గురించి వివరించారు.తరువాత విద్యార్థులకు ఆప్టిట్యూడ్ రౌండ్ నిర్వహించి 37 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని, గ్రూప్ డిస్కషన్ నిర్వహించి 29మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని, చివరిగా హెచ్ఆర్ నిర్వహించి 13 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు.ఎంపిక అయిన విద్యార్థులు హెచ్ఆర్ ఐటీ రిక్రూటర్ గా పని చేయాల్సి ఉంటుందని,వారికి సంవత్సరానికి మూడు లక్షల వరకు జీతం ఉంటుందని ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు.

ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ రమణారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కో స్టాఫ్ గ్లోబల్ మేనేజర్ ప్రభాకర్, హెచ్ఆర్ సుదర్శన్,కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ఉండి( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

ఉండి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గ్రామ గ్రామాన గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాలను ఆవిష్కరించి అనంతరం మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉండి పెద్ద వంతెన సెంటర్లో పార్టీ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ఎన్టీఆర్ పార్టీని స్థాపించడం జరిగిందని టిడిపి తోనే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కిందని వారు తెలియజేశారు. ఎన్ని పార్టీలు వచ్చినా తెలుగుదేశం పార్టీని ఏమీ చేయలేవని వారు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారని ఇందులో ఎటువంటి సందేహం లేదని నాయకులు భరోసా ఇచ్చారు. డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఉండి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తుంది అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు తెలియజేశారు. ఉండి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాగిత బుజ్జి అధ్యక్షతన వాంద్రం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కందుల బలరామ కృష్ణుడు అధ్యక్షతన ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దూసనపూడి రాంబాబు అధ్యక్షతన చెరుకువాడ గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యిార్రింకి బుజ్జి అధ్యక్షతన, ఉప్పులూరు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు అధ్యక్షతన ఆరేడు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాబి అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చెరుకువాడ గ్రామంలో ప్రమాదంలో గాయపడిన కార్యకర్తకు పార్టీ తరపున గ్రామ పార్టీ అధ్యక్షుడు బుజ్జి చేతుల మీదుగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

పాలకోడేరు:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



: పాలకోడేరు మండలం పాలకోడేరు గ్రామంలో పురాణ దిమ్మ సెంటర్ లో తెదేపా పార్టీ స్థూపం వద్ద గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల వెంకట సత్యనారాయణ ఏడుకొండలు అధ్యక్షతన శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్టీ సీనియర్ నాయకులు కునాదరాజు పుల్లవరాజు పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి , సంక్షేమం కోసం 1982 మార్చి 29న తెలుగుదేశం ఆవిర్భవించిందని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని నిలదొక్కుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలంతో నేడు స్వర్ణాంధ్ర శ్రీకారం దిశగా అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఆమె అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ,తెలుగు మహిళలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ఉప్పులూరులో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

ఉండి( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



ఉండి మండలం ఉప్పులూరు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించడం జరిగిందని వారు అన్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కార్యకర్తల అండతో టిడిపి ఎప్పుడు స్థిరంగా ఉన్నదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రతి ఆమె కచ్చితంగా అమలవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్ర చిట్టిబాబు, నీటి సంఘం అధ్యక్షుడు యర్ర సుబ్రహ్మణ్యం తదితర నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి డాక్టర్ రామానాయుడు





పాలకొల్లు( పబ్లిక్ రూల్ ప్రతినిధి)

::తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకువచ్చిన స్వర్గీయ నందమూరి తారక రామారావు యావత్తు దేశానికే ఆదర్శనీయులు అని రాష్ట్ర జర వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం స్థానిక గాంధీ బొమ్మల సెంటరులో స్వర్గీయ యన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లుఅర్పించారు.పార్టీ జెండాను మంత్రి ఆవిష్కరించారు.ప్రభుత్వం హాస్పిటల్ రోగులకు, సిబ్బందికి పండ్లు, రొట్టెలు, పాలు మంత్రి రామానాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి సంక్రాంతి, క్రిస్టమస్,రంజాన్ ఎంత పెద్ద పండుగలో అదే స్థాయిలో తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావ దినోత్సవం పండుగ వేడుకలు రాష్ట్రంతో పాటు మన తెలుగువారు లో ఉన్నచోట కూడా ఘనంగా జరుగుతున్నాయని అన్నారు.నాడు ఎన్టీఆర్ అమలు జరిపిన సంక్షేమ పథకాలు నేడు ప్రపంచమంతా ఆదర్శంగా నిలిచాయని, నిరుపేదలు ఆర్థికంగా ఎదిగి సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం కలిగిందని అన్నారు. జాతీయస్థాయిలో కాంగ్రెసేతర పార్టీలను కూడగట్టి నేషనల్ ఫ్రంటు ఏర్పాటు ఏర్పాటుచేసి చైర్మన్ గా వ్యవహరించిన అన్న ఎన్టీఆర్ దేశానికే ఆదర్శనీయులు అయ్యారని అన్నారు.ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకుని చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు,సంస్కరణలతో మంచి ప్రజాపాలన సాగిస్తున్నారని అన్నారు. చరిత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిపోయేలా అమరావతి రాజధాని,పోలవరం ప్రాజెక్టు పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు చంద్రబాబు కల్పించనున్నారని అన్నారు.రెండు రూపాయలు కిలో బియ్యం,వెనుకబడిన తరగతులకు రాజకీయ రిజర్వేషన్లు,పక్కాఇండ్లు, పింఛన్లు,దీపం పథకం,డ్వాక్రా సంఘాలు,మహిళలకు ఆస్తిలో సమాన హక్కు,తదితర పథకాలు కల్పించిన ఘనత టిడిపిదేనని అన్నారు.విజన్ 2020 పెడితే ఆ రోజు ప్రతిపక్షం హేళన చేశారని సైబరాబాదును సాఫ్టువేరు రంగం ద్వారా పక్క రాష్ట్రాలకు వెళ్ళనవసరం లేకుండా యువతి,యువకులు వేలాదిమంది ఉద్యోగ అవకాశాలు పొంది లక్షలాది రూపాయలు జీతం పొందుతున్నారని అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కోటి సభ్యత్వాలతోపాటు భీమా పథకం వర్తింప చేస్తున్న ఏకైక పార్టీ టిడిపి అన్నారు. నారా లోకేష్ యువగలం పాదయాత్ర ద్వారానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రాష్ట్ర యువతీ యువకుల భవిషత్తు కోసం నిరంతరం ఆలోచనలు చేసే వ్యక్తి లోకేష్ అన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో పేదలు బడుగు బలహీన అట్టడుగు వర్గాల సంక్షేమ పథకాలకు నాంది పలికిన ప్రజాపార్టీ అన్నారు.చంద్రబాబు ఆనాడు 2020 విజన్ తో ప్రగతి సాధించారని,నేడు 2047 విజన్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని మంత్రి రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్,హాస్పిటల్ సూపర్డెంటు డా.ఓ రవికుమార్,వైద్యాధికారులు,నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చేట్టి బాబు,ఉన్నమట్ల కబర్థి,కోడి విజయభాస్కర్, జక్కంపూడి కుమార్,కర్నేని రోజారమణి, కర్నేని గౌరునాయుడు, మామిడిశెట్టి పెద్దిరాజు, పాలవలస తులసీరావు, ధనాని సూర్యప్రకాష్,బందెల భాస్కరరావు,పాముల రజినీకుమార్,షేక్ శిలార్, సల్మాన్ భాజీ, మల్లంపల్లి పకీరుబాబు,వట్టం గణేష్, బోనం నాని,చినమిల్లి గణపతిరావు,అందే కోటివీరభద్రం,పీతల శ్రీనివాసు,హాస్పిటల్ సిబ్బంది, రోగులు వారి బంధువులు, టిడిపి,బిజెపి,జనసేన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# డిఎన్ఆర్ నుండి ట్రాన్స్ ఎనర్జీ కంపెనీకి విద్యార్థులు ఎంపిక.

భీమవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



భీమవరం డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుండి బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న 13 మంది విద్యార్థులు ట్రాన్స్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఎంపికైనట్లు కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు తెలియజేశారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం అంజన్ కుమార్ మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆనందంతో పాటు గర్వంగా కూడా ఉందని విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ రామకిషోర్ డిఎన్ఆర్ కళాశాల ఎప్పుడు ఉత్తమమైన విద్యార్థులను అందిస్తుందని వారు అన్నారు. ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ వేణుగోపాల్ టిపిఓ కెవి నాయుడు మరియు ఫ్యాకల్టీ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీతోనే స్వర్ణయుగం

## జిల్లా పార్టీ అధ్యక్షుడు మంతెన రామరాజు.

భీమవరం:( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా పార్టీ అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు టిడిపి జెండాను ఆవిష్కరించిన అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని పెట్టిన తొమ్మిది నెలలోనే అధికారం దక్కించుకొని ఢిల్లీ పాలకుల నుండి పేదలకు విముక్తి కలగజేసి సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారన్నారు.టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి తెలుగువారి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని తెలుగుదేశంపార్టీతోనే స్వర్ణయుగం సాధ్యమవుతుందని ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా తెలుగుదేశంపార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న 50 మంది నాయకులను సత్కారించారు.ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మెరగాని నారాయణమ్మ పశ్చిమగోదావరి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జత్తిగా శ్రీనివాస్ టిడిపి నాయకులు ఉప్పులూరి చంద్రశేఖర్ డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి పాతూరి రామప్రసాద్ చౌదరి చుక్కా సాయిబాబు నిలాతి రమేష్ సాల మల్లేశ్వరరావు వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గ భవాని చంద్రశేఖర్ మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా కోళ్ల నాగబాబు రాయపల్లి వెంకట్ సందీప్ సరస్వతిరావు గంటా త్రిమూర్తులు మద్దుల రాము ఎలమంచిలి శ్రీనివాస్ చెరుకుపల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మలబార్ గోల్డ్ ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థినులు

తాడేపల్లిగూడెం ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)




మహిళా విద్యను ప్రోత్సహించాలనే సదుద్దేశంతోమలబార్ గోల్డ్, డైమండ్స్ అందిస్తున్న ఉపకార వేతనాలకు తాడేపల్లిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధాన అధ్యాపకురాలు పి నాగవేణి తెలిపారు. ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు మలబార్ గోల్డ్ %డ% డైమండ్ సంస్థ ప్రతి ఏటా ఉపకార వేతనాలను అందిస్తుందన్నారు. అందులో భాగంగా తమ కళాశాల నుండి ఈ ఏడాది పదిమంది విద్యార్థులు ఈ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారన్నారు. భీమవరం మలబార్ గోల్డ్ %డ% డైమండ్ షోరూం వద్ద డైరెక్టర్ ఇంతియాజ్ అధ్యక్షతన శనివారం కార్యక్రమం ఏర్పాటు చేశారు అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా ఈ ప్రోత్సాహక బహుమతులను విద్యార్థులకు అందజేశారన్నారు. కళాశాల కి చెందిన పౌర శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నాగార్జున పర్యవేక్షణలో విద్యార్థినులు వి శ్రీలత, జి ప్రవళిక, ఏ సత్య స్వరూప, పీ ప్రవళిక, జీకే ఎం ఎల్ శేషమని, ఎల్ మహాలక్ష్మి, పి దివ్యసత్య స్వరూప, ఎస్ శ్రావణి, టి రామలక్ష్మీ దుర్గ లు ఈ నగదు బహుమతులను అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించిన అధ్యాపక బృందానికి, విద్యార్థులకు ప్రధాన అధ్యాపకురాలు నాగవేణి అభినందనలు తెలిపారు.

# వీరవల్లి లో సురేంద్ర మోహన్ బెనర్జీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

హనుమాన్ జంక్షన్ ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం వీరవల్లి





గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ%శీ% వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామ పార్టీ అధ్యక్షులు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ నందమూరి తారక రామారావు నిలువెత్తు విగ్రహానికి పూలదండ వేసి నివాలర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కారణ జన్ముడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు, పార్టీపెట్టిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి రాజకీయాల్లో వినూత్న వరవడి సృష్టించరని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సురేంద్ర మోహన్ బెనర్జీ నిరుపేద మహిళలకు జాకెట్ క్లాత్ తో ఆర్ధికంగా సహకారం అందించారు. 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్,కలపాల శ్రీధర్, అమృతపల్లి సూర్యానారాయణ, లంక అజయ్, సర్పంచ్ పిల్లా అనిత, గండి వెంకట రామారావు,గుండపనేని సుబ్బారావు, నందమూరి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు,

# రంగయ్య అప్పారావుపేట గ్రామంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హనుమాన్ జంక్షన్, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ధోనే అశోక్ తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగం శ్రీధర్ మాట్లాడుతూ మన ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని ప్రారంభించి అప్పటివరకు రాష్ట్రంలో ఏకపక్షంగా పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా పార్టీని తీర్చిదిద్దారని.. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించడంతోపాటు, ఐటీ విప్లవం, వ్యవసాయం, విద్య, ఉపాధి, ఇలా ప్రతి రంగంలోనూ తెలుగుదేశం పార్టీ చేసిన కృషి అమోఘమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కానూరి వేణుగోపాలరావు, పొట్లూరి సీతారాం ప్రసాద్, పరుచూరి రామకృష్ణ, కొల్లిపర కిషోర్, తుమ్మల రాము, చీకటి రామకృష్ణ,



కొల్లిపర శ్రీనివాస్ ,కోమ్మినేని శివ, దోనే సుబ్బు, ధోని రాము, పరుచూరి బుచ్చిరామయ్య, కొత్తపల్లి రాజేశ్వరరావు, లింగం నవీన్, లింగం బాపయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు,నల్లి బోయిన శ్రీను, మామిడాల సుబ్బారావు, కొక్కిరపాటి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల చరిత్రను తిరగరాసిన మహనీయుడు "ఎన్.టి.ఆర్"

హనుమాన్ జంక్షన్,( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

43 ఏళ్ళ క్రితం తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి తెలుగు ప్రజల చరిత్రను సుసంపన్నం చేసిన మహనీయుడు, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.టి.ఆర్.అని టి.డి.పి. సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం గ్రామ కూడలిలోని ఎన్.టి.ఆర్. విగ్రహానికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టి.డి.పి. నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అనే వినూత్న రాజకీయ సిద్ధాంతాన్ని ఆవిష్కరించి పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్నో అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన ఆద్యుడు, పేదల దశను మార్చిన అరుదైన పాలకుడు ఎన్.టి.ఆర్ అని, ఆనాటి ఎన్.టి.ఆర్



పథకాలు నేటికీ యావత్ భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఇవే కాకుండా రు.2 లకు కిలో బియ్యం, పక్కా ఇళ్ళు, జనతా వస్త్రాల పంపిణీ, వృద్ధులకు పెన్షన్లు, సహకార సంఘాలను ప్రక్షాళన చేసి, పంచాయితీరాజ్ లో మండల వ్యవస్థ ద్వారా ప్రజలవద్దకు పాలన తీసువచ్చి, సింగిల్ విండో వ్యవస్థను ప్రారంభించి అభివృద్ధి చేశారన్నారు.

అనంతరం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ఎన్.టి.ఆర్ సర్కిల్ దగ్గర అల్పాహారం, మిఠాయిలు అందజేశారు.

# బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా టిడిపి

## నియోజవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి

తాడేపల్లిగూడెం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలవడమే ఆశయంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



తొలుత పార్టీ జెండాను బాబ్జి ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆశయాలను ప్రతి ఒక్కరు ప్రజల్లోకి మరింత తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ఏవైతే హామీలు ఇచ్చారో వాటిని తూచా తప్పకుండా కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. దీనిపై ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండవద్దన్నారు. అయితే పథకాల అమలు కొద్దిగా జాప్యం జరగడం వల్ల ప్రజల్లో అపోలో ఉన్నాయన్నారు. దీన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వేగవంతంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి కోరుతామన్నారు.. లోకేష్ నాయకత్వంలో మనందరం మరింతగా ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలని కార్యకర్తలకు సూచించారు. నామినేటెడ్ పదవులు కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రధాని కార్యక్రమంలో కష్టపడి పనిచేసిన వారందరికీ పదవులు వస్తాయని భరోసా ఇచ్చారు. అనంతరం పార్టీకి సేవలందించిన పలువురిని బాబ్జి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రూరల్, పట్టణ మరియు పెంటపాడు మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

:భీమవరం పి.పి రోడ్డులోని ఒఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడాన్స్ లో ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ లను భద్రపరిచిన గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల



సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది. ఈ సందర్భంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎలక్షన్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఎం.రతన్ రాజు, టిడిపి పార్టీ ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు, సిపిఎం పార్టీ ప్రతినిధులు జె ఎన్ వి గోపాలం, బి.వాసుదేవరావు, జనసేన పార్టీ ప్రతినిధి బి.జయ శివ, తదితరులు ఉన్నారు.

# లేసు అల్లికలు నాణ్యతతో తయారు చేయాలి

## జిల్లా కలెక్టర్ నాగరాణి

నరసాపురం( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

లేసు అల్లికలు ప్రపంచంలోనే మేటిగా నిలిచేలా మంచి నాణ్యతతో తయారుచేస్తే, మెరుగైన మార్కెటింగ్ లభిస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం నరసాపురం మండలం రుస్తుం బాధ గ్రామంలోని





సీతారాంపురం లేస్ పార్కును జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి సందర్శించారు. ఎగుమతులు, దిగుమతులు కార్యకలాపాలు నిర్వహించే బాంబే ఎగ్జిమ్ బ్యాంకు సౌజన్యంతో లేస్ అల్లికదారులకు మెరుగైన శిక్షణను కల్పించి, శిక్షణను పూర్తి చేసుకున్నవారికి సర్టిఫికెట్లు అందించే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత లేస్ పార్క్ నందు ఏర్పాటుచేసిన లేసు అల్లికలలో నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభించిన తొలి బ్యాచ్ లో 20 మంది మహిళలకు లేసు అల్లికలలో శిక్షణను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎగ్జిమ్ బ్యాంక్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన అవుట్ రీచ్ - కమ్ - కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం కార్యక్రమానికి హాజరై ఇప్పటికే లేసు అల్లికల నందు శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నిత్యము ఉపయోగించే వస్తువులను లేసు ఉత్పత్తులతో తయారు చేస్తే మార్కెటింగ్ బాగుంటుందని సూచించారు. ఎక్కడో బాంబేలో ఉండే ఎగ్జిమ్ బ్యాంక్ నరసాపురం లోని మన లేసు ఉత్పత్తులను ఎంపిక చేసుకొని శిక్షణ, మార్కెటింగ్ అందించడానికి ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇప్పటికే నరసాపురం లేసుకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చే జిఐ గుర్తింపు సర్టిఫికెట్ను పొందడం జరిగిందన్నారు. గుర్తింపుకు కొదవలేదని అయితే నాణ్యతతో కూడిన నిత్యవసర వస్తువుల వినియోగ అల్లికలకు మంచి మార్కెటింగ్ ఉంటుందని, తద్వారా మంచి ఆదాయం కూడా లభిస్తుంది అన్నారు. ఆధునిక టెక్నాలజీతో ఇప్పటివరకు మీరందరూ శిక్షణను తీసుకున్నారని, అల్లికకు రంగు దారాల ఎంపికలో నైపుణ్యం చూపించాలన్నారు. జిల్లా యంత్రాంగం పరంగా మీకు అవసరమైన సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. చివరిగా శిక్షణ పూర్తి చేసుకున్న లేసు అల్లికదారులకు సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, లవ్లీ హుడ్స్ డిపిఎం మరియు లేస్ పార్క్ మేనేజర్ ఎస్.కుసుమకుమారి, ఎగ్జిమ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ ధర్మేంద్ర సచాన్, చీఫ్ మేనేజర్ కౌశలాల్ గిరి, నరసాపురం ఆర్డీవో దాసి రాజు,ఏటీడీసీ ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి, సర్పంచ్ ఎం.భారతి, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సీసాలు స్వాధీనం - ఒక వ్యక్తి అరెస్ట్.

ఆకివీడు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల దుంపగడప గ్రామ పరిధిలో రైల్వే రైల్వే గేటు వద్ద ఎక్సైజ్ సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి మిద్ది వినోద్ కుమార్ అను అతని వద్దనుండి 7 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని కోర్టులో హాజరు పరుస్తామని ఆకివీడు ఎక్సైజ్ సీఐ ఎం. శ్రీనివాసరావు తెలియజేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా మద్యం కలిగి ఉన్న యడల చట్ట



ప్రకారం చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ ఎం. శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఆయన తెలిపారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.